

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

21 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నీలగిరి, నవభూమి,:** అక్రమంగా గంజాయిని రవాణా చేయడంతో పాటు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బిహార్‌కు చెందిన రాజేశ్‌కుమార్ ఏడాది క్రితం సూర్యాపేటకు వచ్చి స్థానిక రైస్‌మిల్లులో హమాలీగా చేరాడు.గంజాయి తాగడం అలవాటున్న రాజేశ్ బిహార్‌కు వెళ్లి వచ్చే సందర్భంలో గంజాయి తెచ్చుకునేవాడు. గంజాయికి బానిసైన అతను పని మానేసి గంజాయిని విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. తనకు పరిచయం ఉన్న బిహార్‌కు చెందిన పప్పు యాదవ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి నల్లగొండకు అక్రమంగా రవాణా చేస్తున్నాడు.ఆరు నెలలుగా గంజాయిని తెచ్చి ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నాడు. రాజేశ్ గంజాయి తీసుకొని నల్లగొండకు వస్తుండగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అతడిని పట్టుకొని, అతడి వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో టూటౌన్ సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదులు పాల్గొన్నారు.

### ధాన్యం ఆరబెట్టేందుకు

# నానా అవస్థలు

**చౌటుప్పల్ నవభూమి,:** చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం రైతులు ఆరబెట్టారు. రోజంతా మబ్బులు కమ్ముకొని ఉండడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడవలసి వచ్చింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం రాశుల కిందకు నీరు చేరుకుంది. సీసీ కల్లం పై పోసిన సుమారు 50 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు తడిశాయి. వాన నీరు రాశుల కిందకు చేరడంతో ఈ పరిస్థితి నెలకొంది. అందులో 10నుంచి 15మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు ఎక్కువగా తడిసి పోయాయి. ఐదారుగురి రైతులకు చెందిన ధాన్యం వాన నీటిలో కొంత దూరం కొట్టుకుపోయింది. ఇదంతా కూడ సీసీ కల్లంపై రాశులు పోసిన ధాన్యం పరిస్థితి. గత పది సంవత్సరాల నుంచి రెండు సీజనలలో వచ్చే ధాన్యాన్ని రైతులు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వర్షాలు కురిసి తడిసిపోవడం ప్రతి సారీ జరుగుతున్న ఒక తంతుగా మారింది. సీసీ కల్లంపై పోసిన ధాన్యం రాశులకే ఈ సమస్య ఎదురవుతోంది తప్ప మిగతా ధాన్యం రాశులకు వానతో పెద్ద సమస్య రావడం లేదు. మండలంలోని ఇతర కొనుగోలు కేంద్రాల్లో కూడా ధాన్యం రాశులు వర్షాలు కురిసినా సురక్షితంగా ఉంటున్నాయి. కొన్ని గ్రామాలకు చెందిన రైతులు పోటీలు పడి యార్డులోని సీసీ కల్లంపై ధాన్యం పోయడం, వర్షాలు కురిస్తే ధాన్యం రాశులు తడిసి పోవడం ఒక రివాజుగా మారింది. వర్షాలు కురియకుంటే మాత్రం సీసీ కల్లం పై పోసిన ధాన్యం శుభ్రంగా ఉంటుంది. ధాన్యాన్ని శుభ్రం చేయడానికి అనువుగా ఉంటుంది. తరుగు రాదు. మట్టిలో కలవదు. యార్డులో మొత్తం 118 మంది రైతులకు చెందిన ధాన్యం రాశులు ఉన్నాయి. సీసీ కల్లం లేని ప్రాంతంలో టార్పాలిన కవర్‌లు వేసుకుని పోసిన ధాన్యం రాశులు సురక్షితంగా ఉండడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.



### దోపిడీ రహిత సమాజ నిర్మాణమే

# సిపిఎం లక్ష్యం



**నల్లగొండ నవభూమి,:**నిత్యం పేదల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించిన సిపిఎం నల్గొండ డివిజన్ నాయకులు కాజీరామారం మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య చూపిన దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం వివిధ కారణాలతో పార్టీ వీడిన వారంతా తిరిగి కలిసి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ఎస్టీ కాలనీ రైతు వేదిక దగ్గర మాజీ సర్పంచ్ కామ్రేడ్ రుద్రాక్ష యర్రయ్య- లింగమ్మ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు.ఒక విధానం లేకుండా పూటకో పార్టీ మారి భూస్వాములకు , కార్పొరేట్లకు వంత పాడుతున్న కాంగ్రెస్, బిజెపి, పార్టీలను ప్రజలు తిరస్కరించాలని, ఓట్లను నోట్ల ద్వారా కొనాలని దుర్బుద్ధి కలిగిన వారికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గిరిజన నిరుపేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య కమ్యూనిస్టుగా ప్రజలలో నిరంతరం పనిచేసిన నాయకుడని కొనియాడారు.రామారం వరకు ఉన్న రోడ్డుకు రుద్రాక్ష యర్రయ్య మార్గం అని నామకరణం చేయాలని , 3వ వార్డు ఎస్టీ కాలనీకి రుద్రాక్ష యర్రయ్య నగర్‌గా పేరు మార్చాలని అన్ని పార్టీల నాయకులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# సోలార్ విద్యుత్ ఆదాయం పొందాలి



# నేడు సిపిఎం నియోజకవర్గ స్థాయి సాధారణ సమావేశం

## సీపీఎం నేత మల్లేశ్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 20:-** మిర్యాలగూడ పట్టణం కందుకూరి కన్వెన్షన్ హాల్ (నందిపహాడ్ బైపాస్ చౌరస్తా)లో ఈ నెల 21న సిపిఐ(యం) మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్టు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేశ్ విలేఖరులకు తెలిపారు. సమావేశానికి జిల్లా కమిటి, మండల కమిటి, పట్టణ కమిటి సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిలు హాజరు కానున్నట్టు తెలిపారు.

# అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 20:-** మిర్యాలగూడ పట్టణంలోని 34, 35 వార్డు గాంధీనగర్ యువకులు రక్తదానం చేశారు. ఎన్నో దానాలు చేస్తారు కానీ రక్తదానం వల్ల ఎంతోమందికి ప్రమాదంలో ఉన్న వారికి సహాయం కోసం మేము సైతం అంటూ రక్తానిచ్చి మిర్యాలగూడ గాంధీనగర్ యువకులు ఆదర్శంగా నిలిచారు. భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగరాజు ఇప్పటికి 14సార్లు ఇచ్చి రక్తాన్ని ఇచ్చి ఆదర్శంగా నిలిచాడు. మిర్యాలగూడ విద్యుత్తు సంస్థ ఉద్యోగులు నాయకులు, ఉదార స్వభావంతో రక్తాన్ని ఇచ్చిన వారికి భోజన సౌకర్యాలు కల్పించారు. మిర్యాలగూడ డాక్టర్ నాగేందర్ కుమారుడు అందుడైనా సుమన్ తన భార్య సౌమ్యతో సహా రక్తాన్ని ఇచ్చి ఆదర్శంగా నిలిచాడు. కార్యక్రమంలో 36 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారూ. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, చిలుకూరి శ్యామ్, దాసరాజు శివ, ఆర్ఎస్ఎస్ నాయకులు గూడూరు శ్రీనివాస్ రావు, బొట్టు సోములు, చేరుపల్లి కరుణాకర్, డాక్టర్ అంజయ్య, బంటు యాదగిరి, వెంకటేశ్వర్లు, పరంగి శ్యామ్, ఉబ్బపల్లి నాగార్జున, శివ ,మదన్ మోహన్ రాజశేఖర్ పాల్గొన్నారు

# టిడిపి ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 20:-** మిర్యాలగూడ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు ప్రపంచస్థాయిలో గుర్తింపు, విజన్ వున్న నాయకుడు దేశ రాజకీయాలలో అభివృద్ధి, సంపదను నేర్పిన నాయకుడు చంద్రబాబు కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు నసీరోద్దీన్ బాబా, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకుడు ఏచూరి అనంతరాములు, రాష్ట్ర దళిత విభాగం నాయకుడు నూకపంగు కాశయ్య, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు మచ్చా సైదులు, పార్లమెంట్ బీసీ నాయకుడు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సాంకేతిక విభాగం నాయకుడు రావిరాల నాగేందర్, పట్టణ ఉపాధ్యక్షులు గర్దాస్ ప్రభాకర్, మండల నాయకులు పోట్ల శంకర్ రావు, అనుముల సైదులు, సజ్జల వెంకట్ రెడ్డి, లింగనాయక్,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు రూపావత్ రమేష్ నాయక్ కాంత చారీ బొల్లెద్దు నవీన్ రామకృష్ణ అభిమానులు పాల్గొన్నారు



# దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో పరిష్కారం

◆ టి.ఆర్ఎస్ నాయకులు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్



**సూర్యాపేట నవభూమి,**దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో శాశ్వత పరిష్కార మార్గం ఉంటుందని గండూరి ట్రస్ట్ నిర్వాహకులు టి.ఆర్ఎస్ నాయకులు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం గండూరి జానకమ్మ రామస్వామి వాటర్ ప్లాంట్ నందు గండూరి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ దరీయం ఆయుర్వేద నేత్ర క్లినిక్ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయుర్వేదం అనేది అతి పురాతన కాలం నుండి ఉంది అని ఇంగ్లీష్ మందులు, అలోపతి మందులు వాడితే అప్పటి వరకే ఉపశమనం ఉంటుందని ఆయుర్వేద మందులు ఇప్పుడు డయాబెటిస్ అనేది పదిమందిలో ఆరుగురికి వస్తుందని మనం తినే ఆహార లోపం వలన డయాబెటిస్ వస్తుందని దానికి కూడా ఆయుర్వేద మందులు వాడితే శాశ్వత నివారణ ఉంటుందని తెలిపారు. ఈ క్యాంపులో కంటి మచ్చల, క్షణీత ఆప్టెక్ న్యూరోపతి, కంటి నీటి కాసులు, దురదృష్టి లోపం, సమీప దృష్టిలోపం, నిరంతర పొడి కన్నులు కండ్ల కలలు, కీళ్లవాతం, కీళ్ల,లో సున్నితం కోల్పోవడం, వెన్నుముక సమృద్ధి సమస్యలు జ్ఞాపకశక్తి, సమస్యలు వెన్ను నరాలు నొప్పి, ఉబ్బిన నరాలు తదితర వ్యాధులకు చూస్తున్నరని అవకాశాన్ని వార్డు సూర్యాపేట పట్టణ ప్రజలు వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం వార్డు ప్రజలు టి.ఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ గురించి మాట్లాడుతూ 60 70 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ వార్డులో ప్రతి ఒక్క ఇంట్లో ఎవరికీ ఏ సమస్య ఉందో అని తెలుసుకొని వారికి ఆర్థికంగా సహాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి అన్నారు వారు పెట్టే ప్రతి క్యాంపు వార్డు ప్రజలకే కాకుండా సూర్యాపేట పట్టణ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. గండూరి కృపాకర్ లాంటి నాయకులు మా వార్డులో ఉండడం మా వార్డు అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ దాస్, శ్రీ దరియం బ్రాంచ్ మేనేజర్ పవన్, బిల్డే శ్రీనివాస్, దేవి శెట్టి రవీందర్, గుండా లక్ష్మయ్య, నూకల వెంకటరెడ్డి, ఉప్పల రాజేంద్రప్రసాద్, బిక్షం సవరాల సత్యనారాయణ, బికుమల కృష్ణ, తోట శ్యామ్, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి దేవాలయంలో సేవాకార్యక్రమాలు

◆ అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**సూర్యాపేట నవభూమి,:**అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు వెల్లె శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో బాటసారులు ప్రయాణికులు భక్తులకు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రము ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో వారంలో ఆరు రోజులు పాటు మంచినీటిని ప్రతి బుధవారం మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నెలలో ఒక ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ ఒక నిరుపేద విద్యార్థిని కి ఉచిత విద్యను అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు భక్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ శర్మ, కార్యదర్శి ఎల్గూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన నిర్వాహక కమిటీ చైర్మన్ సంకురశెట్టి చంద్రశేఖర్, అన్నదాత నిర్వహణ కమిటీ కన్వీనర్ జటంగి రవి యాదవ్, ఆడిట్ కమిటీ సభ్యులు మట్టపల్లి రాధాకృష్ణ, శ్రీపాద భాస్కరాచారి, కమిటీ సభ్యులు మారం సాయి, వెంకటేశ్వరరావు, జెపిటి గురుస్వామి, పోలా రాధాకృష్ణ, సంకుర శెట్టి రమేష్, మిర్యాల సంపత్ కుమార్, రాచర్ల వెంకటేశ్వరరావు, పాల్వాయి రవీందర్, రాజు, మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వరరావు, వేమిశెట్టి మధు, పాల్గొన్నారు..





# సోలార్ విద్యుత్ ఆదాయం పొందాలి

**సూర్యాపేట నవభూమి,:**ప్రజలు తమ ఇంటి పైన సోలార్ ప్యానల్స్ ని ఏర్పాటు చేసుకుంటే ఉచిత విద్యుత్ తో పాటు ఆదాయాన్ని కూడా పొందవచ్చని శివ సాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తా తెలిపారు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యా యూనగర్లో రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ సాయి మార్కెటింగ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు 90% బ్యాంకు లోన్ రూపాయలు 78000/- సబ్సిడీ వస్తుందని అన్నారు. ఈ సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్ ద్వారా 30 సంవత్సరాల వరకు విద్యుత్తు పొందడమే కాకుండా మిగిలిన విద్యుత్ని అమ్ముకొని ఆదాయాన్ని పొందవచ్చు తెలిపారు. ఐదేళ్ల వరకు ఎలాంటి సమస్యలు రాకుండా తాము సేవలు అందిస్తామని చెప్పారు . సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సోలార్ విద్యుత్ తో పాటు ఆదాయాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బైరు రమేష్, డీలర్ గుడిశాల శంకర్, సవరాల సత్యనారాయణ, తోట శ్యామ్, మోరిశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట సత్యనారాయణ, ఏ గోపయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# బీసీ నేత లింగంగౌడ్ జన్మదినం... ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 20:-** గత రెండు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల సమస్యలపై జాజుల పోరాడుతున్నారన్నారు. కార్యక్రమంలో :బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ నాయకులు నక్క నాగరాజు, యర్రబెల్లి దుర్గయ్య రజక, గుండెబోయన నాగేశ్వరావు యాదవ్, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, దోనేటి అశోక్, కృష్ణబాబు, పర్సనబోయిన యాదగిరి, భాషం శ్రీనివాస్ పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు



**పెన్‌పహాడ్, ప్రతినిధి ఏప్రిల్ 20(నవభూమి)** పెన్‌పహాడ్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. టిడిపి శ్రేణులు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని టిడిపి శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి కారింగుల శైలజ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ రవీంద్ర నాయక్, తెలుగుదేశం పార్టీ మండల హడాహాక్ సభ్యుడు రాయిరాల వంశీ, మండల ఉపాధ్యక్షులు షేక్ అలీ సాహెబ్, గ్రామ అధ్యక్షుడు శనగని మల్లయ్య, ఉప్పల సోమయ్య, వాస రామస్వామి, వాస జాను, లక్ష్మీనారాయణ, శేష గాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యంత్ జిపిఎల్ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 20:-** ఎన్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్యంత్ జిపిఎల్ కరపత్రాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదివారం మిర్యాలగూడ ఆవిష్కరించారు. లేయర్ రిజిస్ట్రేషన్, టీమ్స్ కాంటాక్ట్ నంబర్ 9030606522ను సంప్రదించాలని కోరారు. లీగ్స్ టోటల్ సెవెంటీన్స్ ప్రతి డెమో 6 మ్యాచ్లు ఆడాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుల నూకల వేణుగోపాల్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆడోత్తు అశోక్, మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి.అశోకాచారి, బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్నలను పొందాలి

**సూర్యాపేట నవభూమి,:**నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూర్యాపేట పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, లు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డు లో భారత్ పెట్రోలియం బంక్ పక్కన జి.వి.ఆర్ కాంప్లెక్స్ ల నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర టైర్ల ఏజెన్సీ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టీ.వీ.ఎస్ కంపెనీ మేనేజర్ మెహతా సందీప్ కుమార్, మాట్లాడుతూ మీ వాహనాలకు అధిక కాలంతో పాటు మన్నిక మా టీ వీ ఎస్ టైర్లు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు, టీ వీ ఎస్ కంపెనీ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు బండారు రాజా, సుధా బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, కొత్త మల్లికార్జున్, తప్పీ గాంధీ, గోపారపు రాజు ఆర్యవైశ్య




యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్, అద్వకేట్ నారాయణ, పిచ్చిరెడ్డి, సూర్యాపేట టీ వీ ఎస్ షోరూం డీలర్ కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి రమేష్, వంగవీటి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయక కార్యదర్శి పేరూరు అశోక్ కుమార్, ఉపేందర్, నిర్వాహకులు వంగవీటి భరత్ కుమార్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యాన్ని అమ్ముకోకుండా ప్రభుత్వం అందించే

# మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

- శివ రెడ్డి గూడెం గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి
- ధర్మారెడ్డిపల్లిలో ఐకెపి సెంటర్‌ని ప్రారంభిస్తున్న చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 20** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ మార్కెట్ చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. పురపాలక, మండల వ్యాప్తంగా ఆదివారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నారాయణగిరి, మధ్యవానిగూడెం, సీతవానిగూడెం, ముక్తాపూర్, గోస్కొండ, ఇంద్రియాల, శివ రెడ్డి గూడెం గ్రామాలలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వంకమామిడి ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వరకతగా ఏర్పాటు చేయడంతో పాటు. వెంటనే డబ్బులు చెల్లించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసిందని వారు అన్నారు. సన్నబట్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుంది అని వారు అన్నారు దళారులకు ధాన్యాన్ని అమ్ముకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యాన్ని అమ్మి మద్దతు లబ్ధి పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి. భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య, సురివి వెంకటేష్ గౌడ్, మర్రి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ ,కోర్ కమిటీ నాయకులు ఫకీరు నర్సిరెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొడిగ శంకరయ్య, ఉప సర్పంచ్ జింక జంగయ్య, ఉడతల సాయిరాం,నాయకులు బండి కృష్ణ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్లు రామసాని చంద్రశేఖర్ రెడ్డి, మద్ది అంజిరెడ్డి, కూసుకుంట్ల కొండల్ రెడ్డి, నాయకులు వారాల రామచంద్రారెడ్డి, మేకల రామకృష్ణారెడ్డి, బుడిగ శివగౌడ్, బద్దం రాజేశ్వర్గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో టిఆర్ఎస్ రజితోత్సవ సభ సన్నాహక సమావేశం

**సూర్యాపేట నవభూమి,:**పట్టణ 28వ వార్డులో 8వ వార్డు అధ్యక్షులు ఇండ్ల సురేష్ టి.ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొయినుద్దీన్ అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుట్ట కిషోర్ల మాట్లాడుతూ టి ఆర్ఎస్ పార్టీ 25వ వసంతాల రజతోత్సవం సందర్భంగా ఈనెల 27న జరిగే వరంగల్ ఎలుకతుర్తి రజతోత్సవ సభకు 28వ వార్డు నుండి భారీగా జన సమీకరణ చేసి సభను సక్సెస్ చేయాలని వార్డు నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టా కిషోర్, చిరంజీవి ,పొన్నం సైదులు, దేవిశెట్టి శ్రీనివాస్, కక్కినేని ఆనంద్, జానీ, వెంకటాచారి, శ్రీను, ఎండి గఫార్, యాదయ్య, శీను,



తదితరులు పాల్గొన్నారు .

# ఏసుక్రీస్తు మరణంపై విజయమే 'ఈస్టర్'

## బేతస్త సంఘంలో పాదశుద్ధి నిర్వహించిన వేదిస్తా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సీబా





**సూర్యాపేట నవభూమి,:**పట్టణ కేంద్రంలో నాలుగో వార్డు నందు బేతేస్త మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రపంచ క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూ మరణం ఏసు గెలిచిన విజయోత్సవంగా ఏసుక్రీస్తు పునరుద్ధనాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈస్టర్ పండగ జరుపుకుంటారని అన్నారు. ప్రపంచం మొత్తంలో ఖాళీగా ఉన్న సమాధి ఒక్క ఏసుక్రీస్త ప్రభుదే అని కొన్ని వేల సంవత్సరాల క్రితం ఎంతో మంది ప్రవక్తలు ప్రవచించిన విధంగా ఆయన ఈ లోకానికి వచ్చి సిలువ వేయబడి చనిపోయి తిరిగి లేచాడని అన్నారు. అనంతరం చర్చిలో ఏసుప్రభు శిష్యుల పాదాలు కడిగి సేవ చేసిన విధంగా ఈరోజు సంఘంలో పాదశుద్ధి కార్యక్రమం చేసి మాదిరి చూపించారు. ఈ కార్యక్రమం లో ఏసుబాబు,కిరణ్, భాస్కర్, జానయ్య సురేష్, పేతురు అంజి ,తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

## పాస్టర్ మామిడి శాంసన్

**సూర్యాపేట నవభూమి,:**ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ మామిడి శాంసన్ అన్నారు ఆదివారం సువెన్ ఫార్మా కంపెనీ సమీపంలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా పాస్టర్ మామిడి శాంసన్ మాట్లాడుతూ యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాన్ని క్షమించడానికి భూమిపై మళ్ళీ అవతరించారని పేర్కొన్నారు. లోక కల్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు.. ప్రేమ సహనం శాంతి పంచిన కరుణామయుడు క్రీస్తు అని ఆయన ప్రేమ స్వరూపుడు అని పేర్కొన్నాడు మానవుల పాప పరిహారం లో భూలోకానికి దేవదేవుడు వచ్చి లోక కళ్యాణార్థం గా పాపము లేని ఏకైక సత్యదేవుడై యేసు క్రీస్తు మాత్రమే చనిపోయి తిరిగి లేచిన వారు అని అన్నారు. అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని ఒకరి పట్ల ఒకరు ప్రేమతో దయాగుణం తో వ్యవహరించాలని అన్నారు. అనంతరం కోలాటాల తో 40 మంది విద్యార్థులను సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ అమ్మ, రంజిత్, రజిత, ,పౌల్, రాజు, యేసు పాదం, విజయ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఇస్కబావిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి

# భూమిపూజ చేసిన బిఆర్ఎస్ నేత నవీన్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, (మాడ్గులపల్లి) ఏప్రిల్ 20:-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి అన్నారు. మాడ్గుల పల్లి మండలంలోని ఇస్కబావి గూడెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగనిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం అయన స్థానిక నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ ఎంపీపీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సామ వెంకన్న, వల్లపుదాసు చంద్రశేఖర్, పోతురాజు సురేష్, మేడి మలాకి, గోలి ఆరోను-ప్రభాకర్, మేడి సుందర్, పోతురాజు శ్రీనివాసు, పోతురాజు ప్రభాకర్, మేడి రవి, గోలీ సిద్దు, గోలిమదన్, వెలిజాల యాదగిరి, మేడి మోష, పోతురాజు నాగేశ్, ఎలిజాల అఖీల్, పోతురాజు సురేశ్, వల్లపుదాసు రాము, వల్లపు దాసు అశోక్,



మంచికంటి శ్రీనివాస్ రెడ్డి, మంచికంటి నాగిరెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పోతురాజు రాజేష్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'

**తిరుమలగిరి నవభూమి:** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చిందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. భూ భారతి చట్టంపై శనివారం అనుముల మం డలం కొత్తపల్లి గ్రామంలోని రైతు వేదికలో, పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ చట్టం ద్వారా అని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు ఆటోమెటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. బహుళ ప్రయోజనాలున్న ఈ చట్టం జూన్ 2 నుంచి రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా పైలట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి(సాగర్)లో భూ సమస్యలను పరిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా భూ అమలు చేయడం సంతోషమన్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మాజీ జడ్పీటీసీ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి భిక్షపతి, ఎంపీడీఓ



సుజాత, కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, పెద్దవూరలో తాసీల్దార్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, లింగారెడ్డి, తిరుమలగిరి సాగర్‌లో తాసీల్దార్ అనిల్, మాజీ జడ్పీటీసీ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 20 (నవభూమి)** ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ మామిడి క్రిస్టఫర్ అన్నారు. ఆదివారం అన్నారం ఎన్ కృపా మినిస్ట్రీస్ చర్చి సమీపంలో కృపమినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా పాస్టర్ మామిడి క్రిస్టోఫర్ మాట్లాడుతూ. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడాని కే భూమిపై మళ్లీ అవతరించారని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ,సహనం,శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. మానవుల పాప పరిహారార్థం భూలోకానికి దేవ దేవుడు వచ్చి లోక కళ్యాణార్థం గా పాపము లేని ఏకైక సత్యదేవుడైన ఏసుక్రీస్తు మాత్రమే చనిపోయి తిరిగి లేచినారు అని అన్నారు. అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని, ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణం తో వ్యవహరించాలని అన్నారు. అనంతరం తో 40 మంది విశ్వాసులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెస్సి అమ్మ మామిడి లక్ష్మమ్మ , యశోద తదితరులు పాల్గొన్నారు.





# గ్లోబల్ వార్మింగ్ నుంచి మన భూమాతను కాపాడుకుందాం



**చండూరు-నవభూమి:** గ్లోబల్ వార్మింగ్ నుంచి మన భూమాతను కాపాడుకుందాం అని, చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి అన్నారు, ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు వనమాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లేకార్డ్స్ తో గ్రీన్ వాక్ నిర్వహించ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లని నరికి వేయడంతో వానలు తగ్గడం నీరు నిలువ ఉండవలసిన చెరువులు కుంటలు స్థలాల్లో ఇల్లు కట్టుకోవడం వాహనాల ద్వారా వెలువడే కాలుష్యం తదితర పరిణామాల వల్ల గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోయిందని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా తమ పరిసర ప్రాంతాలు ఇండ్లలో మొక్కలు నాటడండీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొనడం ద్వారా కాలుష్యం తగ్గించవచ్చు అని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన కాలుష్యాన్ని అందించుటకు ప్రతి ఒక్కరు తమ వంతుగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, గ్రీన్ క్లబ్ ట్రస్టు సభ్యులు మిర్యాల వెంకటేశ్వర్లు, సోమా హేమా మాలిని, తల్లాడ రామచంద్రయ్య, దేవరశెట్టి నాగరాజు, సోమ సురేష్, కొక్కుల సంపత్, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుతాఘాతానికి గురై ఎలక్ట్రిషియన్ మృతి



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 20:-** మిర్యాలగూడ మండలం చిలాపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ (48) ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటలకు విద్యుతాఘాతానికి గురై మరణించాడు. లక్ష్మీనారాయణ గ్రామస్తులతో కలిసి చిల్లాపురం గ్రామ శివారులోని చెరువు వద్ద చేపలు పట్టడానికి ఉదయం వెళ్లి ఇంటికి వచ్చి తిరిగి మధ్యాహ్నం 1.45 గంటలకు చేపలు తెచ్చుకోవడానికి వెళుతుండగా చిల్లాపురం గ్రామ శివారులోని జానపాటి సైదులు వ్యవసాయ భూమిలోనీ విద్యుత్ మోటార్ స్టాటర్ కు ఉన్న వైరు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడనే విషయమై మృతుని కుమారుడు బొడ్డుపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, ఏప్రిల్ 20 :** మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను ఆదివారం కట్టంగూర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా నకిరేకల్ కు వెళ్లి చిరుమర్తి లింగయ్యను శాలువా, బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు పోగుల నర్సింహ్మా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు గుండగోని రాములు, పనస సైదులు, బీరెల్లి ప్రసాద్, జానీ పాష, చెరుకు నర్సింహ్మా, బెల్లి సుధాకర్, నలమాద సైదులు, బోడ యాదగిరి, రేకల భిక్షం, రెడ్డిపల్లి మనోహర్, అంతటి నగేష్, గాదెపాక కన్నయ్య, నోముల వెంకటేశ్వర్లు, అంజనేయులు, పోతరాజు నగేష్, రమేష్, చౌగోని జనార్ధన్, రాజకొండ యాదయ్య, యర్కల మల్లేష్, ఊట్కూరి శంకర్, మునుగోటి ఉత్తరయ్య, జిల్లా యాదయ్య, కత్తుల దేవేందర్, మల్లెబోయిన గోపి, కల్లెం బ0గారి తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి దంపతులకు సన్మాన పత్రం బహుకరణ

## సన్మాన పత్రాన్ని అందిస్తున్న డాక్టర్ పాండాల మహేశ్వర్



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 20** మండలంలోని గోస్కొండ గ్రామంలో ఆదివారం ఇటీవల పదవీ విరమణ పొందిన గ్రామ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి దంపతులకు గ్రామానికి చెందిన డాక్టరేట్ పాండల మహేశ్వర్ ఆధ్వర్యంలోగ్రామంలో తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి దంపతులను శాలవాలతో సన్మానించి అనంతరం సన్మాన పత్రాన్ని అందజేశారు. శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జేజేల మల్లేశం, మన్నె శ్రీనివాస్ రెడ్డి ,మునుకుంట్ల సుమన్ ,మల్లేష్ గౌడ్ ,భూపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు

**సూర్యాపేట నవభూమి,:**మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో పలువురు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో పెద్దిరెడ్డి రాజా ఎనలేని కృషి చేశారని అన్నారు. అనంతరం పెద్దిరెడ్డి రాజా కుమారుడు పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, నాయకులు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, నేరెళ్ల మధు గౌడ్, గుడిపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, ఓదెల రంగారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మీలా వంశీ, సూరయ్య గోపగాని గిరి ధర్మానాయక్ సకినాల కృష్ణ, కార్యంగుల వేణు, గుణగంటి మధు, గాలి శీను, తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు అవయవదానం చేసేందుకు ముందుకు రావాలి



**ఆలేరు నవభూమి,:** సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని, సేవ చేయడం ద్వారా మన మనస్సుకు సంతృప్తి కలుగుతుందనీ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. ఆదివారం ఆలేరుకు చెందిన సీనియర్ సిటిజన్ మొరిగాడి సర్వయ్య తన మరణానంతరం భౌతిక దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అప్పగిస్తూ హామీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సమాజ హితం కోసం తమ కుటుంబ సభ్యులను ఒప్పించి వైద్య విద్యార్థుల ప్రయోగాల కోసం సర్వన్న తన శరీరాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం అభినందనీయం అన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తితో తమ కండ్లను, అవయవాలను, శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, సీనియర్ జర్నలిస్టు మొరిగాడి మహేష్, ముల్లెక్కల రవి కుమార్, చింతకింది వెంకటేష్, సీస సాయి కుమార్, మోరిగాడి బొందయ్య, మొరిగాడి అజయ్ కుమార్, చింతపండు వెంకటేష్, శ్రీకాంత్, జయమ్మ తదితరులున్నారు.

# బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**రాజపేట నవభూమి,:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జెల్లా బాహూపేట వెంకటయ్య, మండల కార్యదర్శి చిగుర్ల లింగం అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభల పోస్టర్లను రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ..కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాల మార్పును రద్దు చేయాలన్నారు. తెలంగాణలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షల మంది నిర్మాణ కార్మికులైన తాపీ, ఇటుక, రాయి, కంకర సెంట్రింగ్ రాడ్, బెండింగ్, ప్లంబర్, ఎలక్ట్రిషన్, వడ్రంగి, కాంక్రీట్ మిక్సింగ్ పెయింటర్స్, మార్బుల్ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ లో జరుగు మహాసభలకు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నీల నరసింహులు, కర్రె బాలరాజు, దేవి మల్లేశం, నీల జాంగిర్ పాల్గొన్నారు.ల

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**పెన్‌పహాడ్ నవభూమి,:** నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల కీలకమైన పాత్ర అని పెన్‌పహాడ్ ఎస్ఐ కాస్తాల గోపి కృష్ణ అన్నారు. ఆదివారం అనాజీ పురం, మాచారం గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పటు చేసిన కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెమెరాలు నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. వీటిని ప్రతిచోట ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో కీలకంగా మారుతున్నాయన్నారు.